ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 17-12-2025 పేజీలు : 06



# మేడారం భక్తుల దృష్ట్యా ఆర్టీసి డిపోను సందర్శించిన ఆర్టీసి వైస్ చైర్మన్ నాగిరెడ్డి

- ఆర్టీసీ ,పోలీస్ వ్యవస్థ బలోపేతం దిశగా సమీక్షా సమావేశం
- స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):
టిఎస్ ఆర్టీసీ చైర్మన్ ఏడీజీ నాగిరెడ్డి మేడారం సమ్మక్క %-% సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల దృష్ట్యా మేడారం ఆర్టీసీ డిపోను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్, ప్రయాణికుల వేచి ఉండే ప్రదేశాలు,శు భ్రత,తాగునీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లకు సంబందించిన ప్రణాళికలను ఆయన పరిశీలించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గత జాతర కన్నా బస్సులు అందుబాటు లో ఉన్నందున ట్రాఫిక్ జాం అవకుండా తగిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో చర్చించారు.ఆర్టీసీ అధికారులకు నిరంతరం సహకరిస్తున్న పోలీస్ అధికారులకు శు భాకాంక్షలు తెలిపారు.జాతర సమయంలో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని, అలాగే డ్రైవర్లు,కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలనిఆదేశించారు.

మిగతా 3లో...



## వరంగల్ తూర్పులో కొనసాగుతున్న గ్రూపు

# రాజకీయాలు

- మంత్రి కొండా సురేఖ పర్యటన నేపథ్యంలో ఓ వర్గం కాంగ్రెస్ నేతలు విడిగా ప్రత్యేక సమావేశాలు
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నేతృత్వంలో 'కొండా' అసమ్మతి నేతల ఇండ్లలో విడిగా సమావేశాలు

వరంగల్ సిటీ, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):
వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీ గ్రూపు రాజకీయాలు కొనసాగుతున్నాయి. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కి వ్యతిరేకంగా ఓ వర్గం నాయకులు గత కొంతకాలంగా అసమ్మతి నేతలను కలుపుకొని గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు మంత్రి కొండా సురేఖకు వ్యతిరేకంగా ప్రజా వేదికలపై విమర్శలు చేశారు. మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యేలను కలుపుకొని పోవడం లేదని విమర్శించారు. దానికి కౌంటర్ గా కొండా మురళి, సురేఖలు సైతం ప్రతి విమర్శలు చేశారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్ళింది. వీరి ప్రవర్తనతో పార్టీకి నష్టం కలిగే ప్రమాదం ఉందని గ్రహించి ఇరువర్గాలను సముదాయించి తాత్కాలికంగా పరిస్థితిని చక్కదిద్దారు. అయినా కాంగ్రెస్ పార్టీ నాయకులలో ముసలం ఇంకా కొనసాగుతూనే ఉంది. తూర్పులో మాజీమంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య కొంతమంది కార్పొరేటర్ లను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను, కొండా వ్యతిరేక వర్గీయులను కలుపుకొని కార్యకలాపాలు సాగిస్తున్నారు.

మిగతా 2లో...



## గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ఐక్యంగా పని చేయాలి

ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



3 లో..

# కట్ర్యాల బిజెపి సర్పంచ్ రమ్య గెలుపు దేశానికి ఆదర్శం

**సర్పంచ్ రమ్య కు శుభాకాంక్షలు తెలిపిన వన్నాల వెంకట రమణ**



**వర్ధన్నపేట, డిసెంబర్ 16, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామ సర్పంచ్ బీజేపీ బలపరిచిన రాయపురం రమ్య గెలుపు తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి ఆదర్శమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు.ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన కట్ర్యాల గ్రామ బీజేపీ సర్పంచ్ రాయపురం రమ్యను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ జన్ సంఘ్ ఆవిర్భావం నుండి వర్ధన్నపేట నియోజకవర్గం బీజేపీ పార్టీకి కంచు కోటగా ఉన్న విషయం తెలిసిందే, అలాంటి వర్ధన్నపేట నియోజకవర్గం కట్రియాల గ్రామంలో ఒక్కప్పుడు గుజ్జ యాదగిరి సర్పంచ్ గా ఎన్నికై బలమైన బీజేపీ అభ్యర్థి గా నిలిచారు.తదనంతరం రాష్ట్రంలో నెలకొన్న వివిధ కారణాల వల్ల బీజేపీ క్యాడర్ ఉన్నపటికీ వర్ధన్నపేట నియోజకవర్గం లో రెండు సార్లు బీజేపీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, తక్కలపల్లి రాజేశ్వర రావు గెలిచినప్పటికీ వివిధ కారణాల చేత క్యాడర్ బలంగా ఉన్న విజయం దిశగా వెళ్లలేకపోయింది. కానీ ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎస్టి రిజర్వేషన్ గా ఉన్న కట్రియాల గ్రామంలో రాయపురం రమ్య ఒక చదువుకున్న యువతి, ఎస్టీ మహిళ గా, ఒక్క రూపాయి కూడా ఓటరుకు ఇవ్వకుండా యువతతో కలిసి ఇంటి ఇంటికి వెళ్లి మన ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ గ్రామీణ ప్రాంతాలకు మరియు దేశ హితం కోసం చేసే వివిధ పథకాలను గ్రామ ప్రజలకు వివరించి, వారిని ప్రతి ఒక్క ఓటరుకు, ఓటుకు నోటు పంపిణీ చేసే దాష్టిక సంప్రదాయాన్ని పక్కన పెట్టి. తనను నమ్మి గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేస్తానని హామీ ఇచ్చి, గడప గడపకు వెళ్లి ప్రతి ఓటరును కలిసి గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా అని మాట ఇచ్చి , ప్రజల అభిమానంతో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళి ఈ పంచాయితీ ఎన్నికలలో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఒక మహిళ రాయపురం రమ్య విజయం ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యాన్ని గురిచేసింది అన్నారు. ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్ , బి.ఆర్.ఎస్ పార్టీలు మధ్యం, డబ్బులు విచ్చల విడిగా పంపిణీ చేసి ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేసినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఓటరు కు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీలను అధికమించి గెలిచిన తీరును యావత్ ప్రజాస్వామ్యంలో ఒక చరిత్ర గా సర్పంచ్ రమ్య నిలిచిపోయిందన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలను, పేద ప్రజలకు వారు చూపించే ప్రేమను, సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి విజయానికి నాంది పలికిన గ్రామ యువత కు, ఓటర్లకు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాదాభివందనాలు, ధన్యవాదములు తెలిపారు.

# వరంగల్ తూర్పులో కొనసాగుతున్న 'గ్రూపు' రాజకీయాలు

**- మంత్రి కొండా సురేఖ పర్యటన నేపథ్యంలో ఓ వర్గం కాంగ్రెస్ నేతలు విడిగా ప్రత్యేక సమావేశాలు**

**- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నేతృత్వంలో 'కొండా' అసమ్మతి నేతల ఇండ్లలో విడిగా సమావేశాలు**




**వరంగల్ సిటీ, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీ గ్రూపు రాజకీయాలు కొనసాగుతున్నాయి. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి కి వ్యతిరేకంగా ఓ వర్గం నాయకులు గత కొంతకాలంగా అసమ్మతి నేతలను కలుపుకొని గ్రూప్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు మంత్రి కొండా సురేఖకు వ్యతిరేకంగా ప్రజా వేదికలపై విమర్శలు చేశారు. మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యేలను కలుపుకొని పోవడం లేదని విమర్శించారు. దానికి కౌంటర్ గా కొండా మురళి, సురేఖలు సైతం ప్రతి విమర్శలు చేశారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్ళింది. వీరి ప్రవర్తనతో పార్టీకి నష్టం కలిగే ప్రమాదం ఉందని గ్రహించి ఇరువర్గాలను సముదాయించి తాత్కాలికంగా పరిస్థితిని చక్కదిద్దారు. అయినా కాంగ్రెస్ పార్టీ నాయకులలో ముసలం ఇంకా కొనసాగుతూనే ఉంది. తూర్పులో మాజీమంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య కొంతమంది కార్పొరేటర్ లను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను, కొండా వ్యతిరేక వర్గీయులను కలుపుకొని కార్యకలాపాలు సాగిస్తున్నారు. అధికారిక పార్టీ కార్యకలాపాలలో సైతం గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో తూర్పు కాంగ్రెస్ పార్టీలో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నిన్నటి వరకు కొండ మురళి వైపు ఉన్న నేతలంతా నేడు ఒక్కొక్కరుగా వీడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మంత్రి కొండా సురేఖ తూర్పులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు పర్యటించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ సారయ్య మంత్రి పర్యటిస్తున్న డివిజన్లోనే విడిగా గ్రూప్ సమావేశము ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అసమ్మతి నాయకులు ఈ సమావేశంలో హాజరయ్యారు. దీంతో ఒక్కసారిగా తూర్పులో రాజకీయ వేడి పుట్టింది. ఇట్టి విషయమై మంత్రి కొండా సురేఖను వివరణ కోరగా మా వెంటే ఉంటూ మా వెనుక గోతులు తీసే కొందరు వ్యక్తులు తూర్పులో తయారయ్యారని అన్నారు. మా రాజకీయ అభివృద్ధిని ఓర్వలేక కొందరు నాయకులు ఈ రకమైన నీచరాజకీయాలకు పూనుకున్నారని అన్నారు. అలాంటి వారితో మాకు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. తూర్పు కాంగ్రెస్ లో రోజురోజుకు పెరుగుతున్న ఈ అసమ్మతి గలానికి మంత్రి స్వయంగా పరిష్కారం చూపుతారా లేక ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని మళ్లీ ఈ సమస్యను పరిష్కరిస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. వీరి గ్రూపు రాజకీయాల ఫలితంగా నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడుతుందని ప్రజలు అనుకుంటున్నారు. నాయకులంతా కలిసి నియోజకవర్గం అభివృద్ధి చేయాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలు, రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తూర్పు నియోజకవర్గం నేతలంతా ఒక్కటై సమిష్టిగా పనిచేసి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందజేసేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ములుగు జిల్లా కలెక్టర్ ప్రొఫైల్ తో ఫేక్ వాట్సాప్ సందేశాలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** తన పేరుతో(ములుగు జిల్లా కలెక్టర్ దివాకర)ఫేక్ వాట్సాప్ సందేశాలను నమ్మి మోస పోవద్దని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కోరారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తన ఫొటోను ప్రొఫైల్ గా పెట్టుకొని కొందరు దుండగులు వివిధ అధికారులకు వ్యక్తులకు సందేశాలు పంపి డబ్బులు అడుగుతున్నారని అన్నారు.ఇలాంటి నకిలీ సందేశాలు అందిన వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు, సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.




# కార్యకర్తలే మా బలం వారికి ఏ కష్టం వచ్చిన తోడుంటాం

**- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**

**- కాంగ్రెస్ సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి ఇంట్లో తేనేటి విందు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** కార్యకర్తలే మా బలం బలగమని, వారికి ఏ కష్టం వచ్చిన తోడుంటామని కంటికి రెప్పలా పడుకుంటామని మాజీమంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య పేర్కొన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్ విశ్వనాథ్ కాలనీలో గల వరంగల్ సిటీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి నివాసంలో ఎమ్మెల్సీ సారయ్య తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని భుజాన పార్టీ జెండా మోస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నిరంతరం పార్టీకి సేవలందించిన వారికి సరైన గుర్తింపు వచ్చేలా వారికి కావలసిన పదవులను దక్కేల చేస్తానన్నారు. అందరం కలిసి మెలిసి ఉండాలని ఐకమత్యాన్ని చాటాలన్నారు. కార్యకర్తలు నాయకులకు పార్టీ పరంగా గౌరవ మర్యాదలు దక్కే విధంగా తాను పాటుపడతానని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, బసవరాజ్ శ్రీమాన్, నల్లగొండ రమేష్, రాజనాల శ్రీహరి, పరమేష్, బసవరాజ్ కుమార్, తత్తరి లక్ష్మణ్, ప్రభాకర్, జీవన్ కిషోర్ గౌడ్, జన్ను రవి, గోరంటల రాజు, మంద సన్నీ, ఎండి సజిద్, దాసి రాందేవ్, గజ్జల లింగమూర్తి, పద్మ, ఎండి అఫ్జల్, ఆరిఫ్, బషీర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.ద

# ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగాద కలిసిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు



**టేకుమట్ల డిసెంబర్ 16 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలలోని నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీషగౌడ్, మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డిఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యేగండ్రసత్యనారాయణరావునుమర్యాదపూర్వకంగాకలిసినారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనసర్పంచ్ లు,ఉపసర్పంచ్లు,వార్డ్ సభ్యులను శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం కలిసి కట్టుగాకృషిచేయాలన్నారు.అనంతరం సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామంలోని మంచినీటి సమస్య,సిసి రోడ్లు,సైడ్ కాలువలు,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అండదండలతో కృషి చేస్తామన్నారు.

# మేడారం భక్తుల దృష్ట్యా ఆర్టీసి డిపోను సందర్శించిన ఆర్టీసి వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి

**- ఆర్టీసీ ,పోలీస్ వ్యవస్థ బలోపేతం దిశగా సమీక్షా సమావేశం**

**- స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ సుధీర్ రామనాధ్ కేకాన్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** టిఎస్ ఆర్టీసీ చైర్మన్ ఏడీజీ నాగిరెడ్డి మేడారం సమ్మక్క %-% సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాల దృష్ట్యా మేడారం ఆర్టీసీ డిపోను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్, ప్రయాణికుల వేచి ఉండే ప్రదేశాలు,శుభ్రత,తాగునీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లకు సంబందించిన ప్రణాళికలను ఆయన పరిశీలించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గత జాతర కన్నా బస్సులు అందుబాటు లో ఉన్నందున ట్రాఫిక్ జాం అవకుండా తగిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తో చర్చించారు.ఆర్టీసీ అధికారులకు నిరంతరం సహకరిస్తున్న పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.జాతర సమయంలో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని, అలాగే డ్రైవర్లు,కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలనిఆదేశించారు. భక్తుల భద్రత,సౌకర్యాలే లక్ష్యంగా ఆర్టీసీ అధికారులు జిల్లా పోలీసులతో కలిసి సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డీ శివమ్ ఉపాధ్యాయ, ఆర్టీసి ఈడిఎం మునిశేఖర్,ఈ డిఈ వెంకన్న,ఈడి సాల్మన్, ఆర్ఎం విజయభాను,ఆర్ఎం రవిచంద్ర,ములుగు డిఎస్పీ రవీందర్,స్పెషల్ బ్రాంచ్ సిఐ శంకర్,పస్రా సిఐ దయాకర్, ఆర్ఐ అడ్మిన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లు ఐక్యంగా పని చేయాలి

**ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 16:** గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లు ఐక్యంగా పని చేసి, ప్రజల సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనకు ప్రజల సమస్యలు సర్పంచ్ లు వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశ విజయవంతంగా పూర్తి అయిందని, రెండో దశ త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరా జరుగుతుందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటమి చెందిన నాయకులు నిరుత్సాహ పడకుండా, రేపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. అంతకుముందు గ్రామాల వారీగా బస్వరాజపల్లి సర్పంచ్ చింతకుంట్ల సునీత శ్రీనివాస్, ఉప సర్పంచ్ చావుదరి స్వప్న రాజయ్య లు, వార్డు మెంబర్లు మాజీసర్పంచ్ గండు రమేష్ కట్ల మల్లయ్య ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూల బొకే లు ఇస్తూ, స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే కూడా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఉర్సు సికేఎం ప్రభుత్వ ఆసుపత్రిలో కు.ని ఆపరేషన్లు

**- పరిశీలించిన డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి. సాంబశివరావు**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో నగరంలోని ఉర్సు సి కే ఏం అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రిలో పురుషులకు కుటుంబ నియంత్రణ(కు.ని) క్యాంపు నిర్వహించడం జరిగినది. ఇట్టి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సకు పేరు నమోదు చేసుకున్న(15మంది) వారికి డాక్టర్ కృష్ణారావు ఆధ్వర్యంలో విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేశారు. ఈ క్యాంపును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ పురుషులకు చేసే వేసేక్టమీ ఆపరేషన్ సాధారణమైనది. ఎలాంటి కోత కుట్లు లేని రెండు నిమిషాలలో నిర్వహించే ఆపరేషన్. ఇది చేసుకోవడం వలన పురుషులలో ఎలాంటి వైకల్యము రాదని వాళ్లు సాధారణమైన జీవితము గడపవచ్చు అని పురుషునిగా కుటుంబ బాధ్యత నిర్వహించవచ్చునని అన్నారు. గతంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆపరేషన్ చేయించుకొని సాధారణమైన జీవితం గడుపుతున్నారని, ఎలాంటి సమస్యలు రాలేదని పేర్కొన్నారు. కావున పురుషులు ముందుకు వచ్చి వేసేక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాత శిశు సంరక్షణ కార్యక్రమం అధికారి డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రతీక్, డిప్యూటీ డెమో, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో తెలంగాణ






రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం- హెచ్ 58 రీజినల్ కమిటీ నూతన కార్యవర్గాన్ని యూనియన్ వ్యవస్థాపకులు, గౌరవ అధ్యక్షులు కోడూరి ప్రకాష్ జెన్ కో అధ్యక్షులు ఎలకంటి రగోత్తం ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం ఏర్పాటుచేసి ఎన్నుకోవడం జరిగింది. 2026-2027 సంవత్సరానికి క్రింద పేర్కొన్న విధంగా పదవీ బాధ్యతలు నిర్వర్తించిన వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాబితా రిజినల్ అధ్యక్షుడిగా లింగంపెల్లి రాజేశ్వర్ రావుకార్యనిర్వహక అధ్యక్షులు మామిండ్ల నాగరాజు ప్రాంతీయ కార్యదర్శిసూర నరేందర్ ఉపాధ్యక్షులుఅదనపు కార్యదర్శి సహాయ కార్యదర్శులు జాయింట్ సెక్రటరీలు గాఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ప్రచార కార్యదర్శులుగా రిజినల్ కోశాధికారినడిపెల్లి మాధవరావు కార్యవర్గ సభ్యులుఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టపాక కిరణ్ ఉపాధ్యక్షులు బుర్ర కుమారస్వామి, జెన్ కో వర్కింగ్ ప్రెసిడెంట్ కె. కాంతయ్య, సహాయ కార్యదర్శి. శ్రీనివాస్ తోట మల్లిక్, లక్కం విజేందర్, తాల్ల శ్రీను తీగల తిరుపతి రావు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం నూతనంగా ఎన్నికైన రీజనల్ బాడీ సభ్యులను ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ గారికి అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లకు, విజిలెన్స్ అండ్ ఫాక్టరీ మేనేజర్ లకు పరిచయం చేయడం జరిగింది

# 41వ డివిజన్ లో పర్యటించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ సిటీ, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి 41వ డివిజన్ లో మంత్రి కొండా సురేఖ మంగళవారం పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం డివిజన్ పరిధిలోని ఉర్సు హరిజన వాడలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించి లబ్ధిదారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మా ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. తూర్పు నియోజకవర్గం అభివృద్ధియే తమ ధ్యేయమని, నియోజకవర్గ ప్రజలే దేవుళ్ళని ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఎన్నికల నిర్వహణ వ్యవస్థ

**స్వేచ్ఛాయుత ఎన్నికలు సాధ్యమేనా**

**మద్యం డబ్బు పంపిణీ అరికట్టడంలో అధికారులు విఫలం**

**ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు**




**ఎల్కతుర్తి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** గ్రామీణ స్వరాజ్యాన్ని నెలకొల్పేందుకు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పారదర్శకత ఓటర్లకు స్వేచ్ఛాయుత పరిస్థితులు లేకుండా పోయాయని ధర్మ సమాజ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఒక ప్రకటన ద్వారా విమర్శించారు నేడు తెలంగాణ గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మద్యం ఏరులై పారుతున్న అభ్యర్థులు ఓటర్లకు ఒకరికి మించి ఒకరు డబ్బులు అధికంగా పంపిణీ చేస్తుంటే వాటిని అరికట్టడంలో రాష్ట్ర ఎన్నికల సంస్థ రాష్ట్ర పోలీసు విభాగం ఘోరంగా విఫలమవుతున్నట్టుగా నిరూపణ అవుతుంది రాజ్యాంగ సంస్థలను సైతం నిర్వీర్యం చేయడం గమనార్హం అని అన్నారు. ఎన్నికల్లో ఏరులై పారుతున్న మద్యం ఓటు కొనుగోలు కోసం డబ్బుల పంపిణీ మూలంగా నీతి నిజాయితీ కలిగిన ఉన్నత ఆశయాలతో రాజకీయాల్లో రాణించాలని వస్తున్న అతి సామాన్యమైన యువతకు అవరోధులుగా మారి వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ గ్రామాన ఓటు యొక్క విలువను శక్తిని తెలియజేయడంలో విఫలమవుతున్నట్టు స్పష్టంగా అర్థం అవుతుంది ఎన్నికల నిర్వహణ చూస్తే గ్రామాల్లో విష సంస్కృతి నాటుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి సామాన్యుడు సింహాసనం మీద కూర్చునేలా ప్రభుత్వ పాలన వ్యవస్థ ఉండాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో నిర్ణయాత్మక వయస్సు వచ్చే ప్రతి వ్యక్తికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉండాలని మహా పోరాటం చేసి బీసీ ఎస్సీ ఎస్టీ అందరికీ ఓటు హక్కు సాధించి పెట్టారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇప్పటికీ గ్రామాల్లో ప్రజలకు ఓటు యొక్క విలువశక్తి తెలియజేస్తూ ఎన్నికల్లో మద్యం డబ్బు పంపిణీ చేయడాన్ని అరికట్టడంలో ప్రభుత్వ వ్యవస్థలన్నీ విఫలమవుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం నిర్వీర్యం అవుతుందని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# సెయింట్ థామస్ అల్టి ట్యూడ్ హైస్కూల్లో ఘనంగా విజయ్ దివాస్ సంబరాలు

**పాఠశాల కరస్పెండెంట్ పుస్కూరి కార్తీక్ రావు**

**ఎల్కతుర్తి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్ ప్రాంగణంలో విజయ్ దివాస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తి భావాలను ప్రతిబింబించేలా విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను మరింత వైభవోపేతంగా తీర్చిదిద్దారు. వేడుకల ప్రారంభంలో విద్యార్థులు సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశభక్తి గీతాలు, నృత్యాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించగా, విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకుని దేశభక్తి భావాలను రగిలించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, విజయ్ దివాస్ ప్రాధాన్యతను వివరించారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరుల సాహసం, త్యాగాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి, కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె




తిరుపతి, ఉపాధ్యాయులు ఆశా బేగం, సురేష్, రమేష్, సరిత, లావణ్య, మమతా, కవిత, శ్వేత, కావ్య, అనుష, స్వప్న, రమ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల సమన్వయంతో విజయ్ దివాస్ వేడుకలు అత్యంత స్ఫూర్తిదాయకంగా ముగిశాయి.

# స్వాతంత్ర్య సమరయోధురాలు గోలి కౌసల్య నేటితరానికి ఆదర్శం

**-నేదునూరి రాజమౌళి**



**హసన్‌పర్తి,డిసెంబర్-16(ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య పోరాటంలో సంపూర్ణ సహకారం అందించిన వీరవనిత గోలి కౌసల్య నేటి తరానికి ఆదర్శమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి అన్నారు. మంగళవారం హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన గోలి కౌసల్య సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌసల్య చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోలి కౌసల్య ఉమ్మడి కుటుంబ వ్యవస్థలో కుటుంబ ప్రతిష్ఠను, గౌరవాన్ని పెంపొందించిన సామాజిక దృక్పథం కలిగిన విప్లవ నారిగా నిలిచారని చెప్పారు. బంధువర్గంలో, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె త్యాగస్ఫూర్తి చిరస్మరణీయమన్నారు. కష్టకాలాల్లో కమ్యూనిస్టు ఉద్యమానికి అండగా నిలిచిన త్యాగధనుల కుటుంబమిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మాటి ప్రవీణ్‌కుమార్, గోలి శ్యాంసుందర్‌రెడ్డి, గోలి రామకృష్ణారెడ్డి, గోలి రవీందర్‌రెడ్డి, గోలి శ్రీనివాస్‌రెడ్డి, కుమార్తెలు సరళ, అనితతో పాటు మోతెలింగారెడ్డి, గోలి రాజిరెడ్డి, గోలి రమణారెడ్డి, పాడి మల్లారెడ్డి, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విషాదంలో ఉన్న కుటుంబానికి వార్డ్ మెంబర్స్ అండ



**తరిగొప్పుల డిసెంబర్ 16 ప్రజాజ్యోతి :** బొత్తలపర్రే గ్రామానికి చెందిన భూక్య శ్రీకాంత్ (38) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కుటుంబం తీవ్ర విషాదంలో ఉంది. ఈ కష్టసమయంలో గ్రామంలోని నూతనంగా ఏర్పడిన వార్డ్ మెంబర్స్ ముందుకు వచ్చి "మేమున్నాం" అంటూ మానవతా దృక్పథంతో కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా కల్పించి 7000 వెయ్యిల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు మాట్లాడుతూ శ్రీకాంత్ కుటుంబానికి ఇది కష్టకాలం. మా వంతుగా చేసిన ఈ చిన్న సాయం వారికి కొంతైనా ధైర్యం కలగాలని ఆశిస్తున్నాం. భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ మూడవత్ పావని%-%రాజ్ కుమార్, మూడవత్ తిరుపతి, మూడవత్ అనితరాజేష్, జరుపల రాజు, భూక్య కమల%-%తారాచంద్, భూక్య రాజు, భూక్య షీలా బంగులాల్‌తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ

**మావోయిస్టు అగ్రనేత దామోదర్ అరెస్టు?**

**అదిలాబాదు నుండి సేఫ్ జోన్ కి వెళ్తుండగా పోలీసులకు చిక్కినట్లు**

**సమాచారం పట్టుబడ్డ దామోదర్ తో పాటు 15మంది**

**ఏటూర్ నాగారం ప్రజా జ్యోతి :**ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లికి చెందిన మావోయిస్టు అగ్రనేత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ పోలీసులకు చిక్కారు. ఆదిలాబాద్‌లో సేఫ్ జోన్ కు తరలి వెళ్తున్న క్రమంలో పోలీసులు అరెస్ట్ చేరినట్లు తెలుస్తోంది. చొక్కారావుతోపాటు 15 మంది మావోయిస్టులు సిర్పూర్ (యూ)లో అదుపులోకి తీసుకున్న పోలీసులు పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు, ఏడుగురు పురుషులుమావోయిస్టులను హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలించి నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.



# వర్ధన్నపేట్ డిగ్రీ కళాశాలలో ఎంఓఎఫ్ ల అంతర్జాతీయ సదస్సు

**వర్ధన్నపేట డిసెంబర్ 16, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 19, 20 డిసెంబర్‌లో ఆన్లైన్‌లో మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ ఫర్ ఏ సస్టైనబుల్ ఫ్యూచర్ %-% 2025 అంశంపై అంతర్జాతీయ సదస్సు జరుగనుంది. 2025 రసాయన శాస్త్ర నోబెల్ విజేతల గౌరవార్థం నిర్వహించే ఈ కార్యక్రమ పోస్టర్‌ను కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ వి. రామచంద్రం ఆవిష్కరించారు. జాతీయ-అంతర్జాతీయ నిపుణులు ఉపన్యాసాలు ఇస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 నుంచి 8.30 గంటల వరకు జరుగుతుందని ప్రిన్సిపాల్ డా. జి. పోశయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కన్వీనర్ డా. శ్రీనివాస్ నేరెళ్ళ, నిర్వాహకులు డా. ఎ. మధుసూదన్ రెడ్డి, డా. ఎం. రెడ్డప్ప. ఆసక్తి ఉన్నవారు కళాశాల లేదా కన్వీనర్‌ను సంప్రదించి రిజిస్టర్ చేసుకొని పత్రాలు సమర్పించవచ్చని డాక్టర్ పోశయ్య తెలిపారు.



# విజ్ఞాన్ విద్యాలయంలో దీక్ష దివాస్ ఘనంగా వేడుకలు

**పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు**




**ఎల్కతుర్తి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో విజ్ఞాన్ విద్యాలయంలో (ఈవి) విజయ్ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తి భావాలను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. పాఠశాల కరస్పాండెంట్ నడిపెల్లి సుధీర్ రావు మాట్లాడుతూ, సైనికులు మన దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నారు మన కోసం ప్రాణాలు అర్పించిన జవానులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు, సుధీర్ రావు, సితార, షహనాజ్, రాశి, శ్వేత, అసిఫా, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాలువ భూమి అక్రమణ

**దళితుల పొలాలకు దారి మూసివేత చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి**



**ఎల్కతుర్తి డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని దండేపల్లి, దగ్గువారి పల్లె మధ్య ఉన్న డిబిఎం 20 ఎస్సారెస్పీ కాలువ ప్రభుత్వ భూమిని ఆక్రమించి సాగు చేసుకుంటూ, దళితుల పొలాలకు వెళ్లే మార్గాన్ని పూర్తిగా మూసివేస్తున్నారని దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సూరారం గ్రామానికి చెందిన బచ్చు శ్రీనివాస్ రావు ( తండ్రి రామారావు) ఎస్సారెస్పీ కాలువ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని దళితుల వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిని అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయమై ప్రశ్నిస్తే మీరు ఏం చేస్తారో చేసుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించారు. ఇదే అంశంపై గతంలో 2023లో గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయగా ఎస్సారెస్పీ అధికారులు పరిశీలించి వెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి దళితులను బెదిరిస్తున్న బచ్చు శ్రీనివాస్ రావు పై చట్టపరమైన చర్యలు తీసుకొని దళితుల పొలాలకు వెళ్లే దారిని వెంటనే ఏర్పాటు చేయాలని డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూపాక ఎల్లయ్య, కామెరా తిరుపతి, గొల్లిన లింగమూర్తి, కామెరా గాలిబు, తదితరులు పాల్గొన్నారు, మొత్తం 15 మంది దళితుల రైతులకు ఈ మార్గం అత్యవసరమని పేర్కొంటూ తహసిల్దార్ తక్షణమే జోక్యం చేసుకొని న్యాయం చేయాలని కోరారు.

## విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 16 :** గణపురం మండలం 11కేవీ గాంధీనగర్ ఫీడర్ బ్రేకర్ లో సాంకేతిక సమస్యను నివారించడానికి ప్రొటెక్షన్ వింగ్ మరమత్తులు చేయడానికి వచ్చుచున్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేకపోయారు, కావున బుధవారం ఉదయం 08:00 గంటల నుండి 11:00 గంటల వరకు గాంధీనగర్ ఫీడర్ లో విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిధి లోని గాంధీనగర్, మైలారం, కర్కపల్లి లక్ష్మారెడ్డి పల్లి గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ తెలిపారు.

# జిల్లాలో నాలుగు మండలాల్లో మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**- పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది**

**- హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్**

**-ఆత్మకూరు లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఆత్మకూరు, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు బుధవారం జరుగుతుండగా ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా హైస్కూల్ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి మూడో విడత ఎన్నికలలో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియ కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధులకు కేటాయించబడిన పిఓ, ఓపిఓల రిపోర్టింగ్ కౌంటర్ ను కలెక్టర్ సందర్శించి అప్పటివరకు ఎంతమంది రిపోర్ట్ చేశారని అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రంలో ఆయా పోలింగ్ కేంద్రాల ఎన్నికల అధికారులను తీసుకున్న పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించారు. అని రిటర్నింగ్, పోలింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించబడినట్లు మొబైల్ ఫోన్ కు వచ్చిన సందేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన వాహన సదుపాయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ మెటీరియల్, పోలింగ్, కౌంటింగ్ అంశాల గురించి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కాగా హనుమకొండ జిల్లాలో మూడో విడత ఎన్నికలు ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు స్థానాలకు బుధవారం ఉదయం ఏడు నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మంగళవారం ఆయా మండల కేంద్రాలలో పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల నుండి ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామాగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. ఎన్నికల పోలింగ్ ను పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. **మూడో విడత ఎన్నికలు జరిగే మండలాలు: 04:**ఆత్మకూర్, దామెర, నడికూడ, శాయంపేట మండలాలు ఉండగా,ఇందులోగ్రామ పంచాయతీలు – 67 (మొత్తం 68, ఏకగ్రీవం – 1 పూర్తీ గ్రామ పంచాయతీ) ఉన్నాయి. వార్డులు – 563 (మొత్తం – 634, ఏకగ్రీవం –71) ఓటర్లు : 111822 (పు : 54293 స్త్రీ : 57528, ఇతర : 1) ఓటర్లు ఉన్నారు. ఎన్నికల విధులలో పి. ఓ – 626, ఓ. పి. ఓలు – 897 ఉన్నారు. మొత్తం సిబ్బంది – 1523 ఎన్నికల విధులలో పాల్గొంటున్నారు. బుధవారంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. మొదటి, రెండు దశలు ఇప్పటికే పూర్తికాగా మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. సర్పంచ్, వార్డు స్థానాలకు పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆత్మకూర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలన


**ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు**




**హనుమకొండ డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. జిల్లాలోని నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తుండగా పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, మైక్రోఅబ్జర్వర్లతో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు సమావేశమై పోలింగ్, కౌంటింగ్ సంబంధించిన అంశాలపై సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, శాయంపేట ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నడికూడ ఎంపీడీవో రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గాయపడ్డ విద్యార్థికి అండగా నిలిచిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

**రూ.11,116 వేల ఆర్థిక సాయం**



**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 16:** గణపురం మండల కేంద్రానికి చెందిన ఇంటర్ సెకండియర్ బైపిసి విద్యార్థి గుర్రం విగ్నేష్ గత నెలలో పీఎం శ్రీ మోడల్ పాఠశాల ప్రాంగణంలో జరిగిన క్రీడల్లో గాయపడగా అతనికి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అండగా నిలిచారు. మంగళవారం విద్యార్థి ఇంటికి వెళ్లి రూ.11,116 వేల ఆర్థిక సాయం అందజేశారు.విద్యార్థికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.ఎం శ్రీ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి,టి.రజిత డాక్టర్ కె శ్రీ సుధ పిఈటి మమత,ఎస్ శంకర్ సిహెచ్ మహేష్ బి.రమేష్ ఎండి మసూద్ పాషా విద్యార్థులు హెడ్ బాయ్ జస్వంత్ హెడ్ గర్ల్ సింధూజ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పంథిని గ్రామంలో విజయకేతనం ఎగరేసిన శ్రీరామ్ భూపాల్ (కన్నయ్య) కు అభినందనలు తెలిపిన డాక్టర్ వన్నాల వెంకట రమణ

**వర్ధన్నపేట డిసెంబర్ 16 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గం లోని పంతిని గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి శ్రీ రామ్ భూపాల్ (కన్నయ్య) మరియు 3వ వార్డు మెంబర్ గుంటి రజిత,4వ వార్డు మెంబర్ కళ్లేపు రాఘవీర్,5వ వార్డు మెంబర్ సాంబరాజు,6వ వార్డు మెంబర్ పొన్న వాసవి,7వ వార్డు మెంబర్ ముంజ రజిత,8వ వార్డు మెంబర్ అమీర్ పాషా,10 వ వార్డు మోడెం మహేందర్ .సర్పంచ్ శ్రీ రామ్ భూపాల్ మరియు వార్డు మెంబర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేసి అనంతరం వారిని శాలువాతో సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.అనంతరం వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగించింది. ఆదివారం రెండో విడతలో జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి నాయకులు అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. కేంద్రం



అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించడంలో సఫలమయ్యారు. దీనికి అభ్యర్థుల చరిష్మ కూడా తోడయిందని వెల్లడించారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే గ్రామాల్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ ప్రాబల్యం మరింత పెరగడం ఖాయమనీ అన్నారు.

## సర్పంచులకు అండగా ఉంటా అభివృద్ధికి నిధులు కేటాయిస్తా

### -కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 16,ప్రజాజ్యోతిః**
జగిత్యాల పట్టణం లోని పొన్నాల గార్డెన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యులకు అభినందన సభ ఏర్పాటు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జీవన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థుల విజయం సాధించడంతో కాంగ్రెసు శ్రేణులు ఉత్సాహం ఉప్పొంగింది.జిల్లాల్లోని వివిధ గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది తరలివచ్చారు.ఈ సందర్భంగా సర్పంచులు,వార్డు సభ్యులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నూతనగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిగా అన్ని విధాలుగా సర్పంచులకు అండగా నిలుస్తాను.నిధుల విషయంలో సర్పంచులు ఆందోళన చెందవద్దు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరుగదు.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్త నుండి మంత్రిగా ఎదిగినా.ప్రజల మధ్య ఉన్న వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటది.నిధుల కేటాయింపులో, అభివృద్ధిలో అందా నిలుస్తామని భరోసా ఇచ్చారు.మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటారు.రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు.కాంగ్రెస్ పార్టీ విధానాలకు రేవంత్ రెడ్డి ఆలోచన విధానానికి ఆకర్షితులై ఎంతో మంది పార్టీ లో చేరారు.జగిత్యాల లో మాత్రం ఎవ్వరు గెలిచిన పర్వాలేదు.కానీ ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు గెలువొద్దని పార్టీ లోకి మద్యలో వచ్చిన వారు అడ్డుకున్నారు. తనను కలిస్తేనే అభివృద్ధి జరుగుతుంది సర్పంచులు అంటూ బెదిరిస్తున్నారు.నక్క లాగా వచ్చి ఉడుము లాగా తయారు అయ్యిండు.అభివృద్ధి మీ దగ్గర కాదు.ప్రభుత్వం వద్ద ఉంది.నిధులు కేటాయించి, అభివృద్ధి చేసేది ప్రభుత్వం.మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారం తోజగన్నాథ్ లో 18 కోట్లతో వంతెన మంజూరు చేయించిన.ఎమ్మెల్యే గా ఓడినా రేవంత్ రెడ్డి సహకారం తో మూడు నెలల్లో 30 కోట్లు నిధులు తీసుకువచ్చిన..10 కోట్లు ఉపాధి హామీ నిధులు 10 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు.10 కోట్లు నియోజక వర్గ నిధులు కాంగ్రెస్ లో ఉడుముల వచ్చి తన తాబేదారులకు నిధులు కట్టబెట్టి, మా మీదనే పెత్తనం చెలాయిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిధులు వచ్చేవి.మా హక్కులు కాజేసి.నిధులు తన అనుచరులు బీ ఆర్ ఎస్ నాయకులకు కేటాయిస్తున్నారు అని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకులను పక్కనపెట్టి బీజేపీ నాయకులను సింగిల్ విండో పర్సన్ ఇంచార్జి లుగా నియమించడం నిజమయిన కాంగ్రెస్ కార్యకర్తల పై వివక్షకు నిదర్శనం.పదేళ్లు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని కష్టపడిన వారికి మంత్రి లక్ష్మణ్ కుమార్ అండగా నిలుస్తారని భావిస్తున్న.నేను అభివృద్ధిలో ముఖ్యమంత్రి స్థాయి తో పోటీ పడిన.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తో పోటీ పడి.జగిత్యాల జిల్లాలో జే ఎన్ టి యూ ఇంజనీరింగ్ కళాశాల, నాక్ కేంద్రం, వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయించిన.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగిత్యాల మున్సిపాలిటీ లో 24 గంటలు తాగు నీరు అందించిన రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అంగడి చిట్టి రద్దు చేయించిన.నీ స్వార్థం కోసం.. నీ కడుపు నింపు కోవడం కోసం కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి గరిబోల్ల పొట్ట కొట్టడం సరికాదు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పదేళ్లు జెండా మోసిన కాంగ్రెస్ నాయకులకు ఎంపీటీసీ, జెడ్పీటి సీ టిక్కెట్లు ఇవ్వండి.పదేళ్లు జెండా మోసిన వారికే హక్కు ఉంటది పార్టీ లోకి నడుమ వచ్చినోళ్ళు అడ్డం వస్తే సహించేది లేదు.గ్రామ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకే టిక్కెట్లు ఇవ్వాలి.పార్టీ నాయకుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలి.అని లక్ష్మణ కుమార్కు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండి వెన్నంటి ఉండి లక్ష్మణ్ కుమార్ కొట్లాడారు. జగిత్యాల నియోజక వర్గ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.అధిక నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు.సొంత పార్టీలో కనపడని శత్రువుతో పోరాటం చేస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ లో ఏం జరుగుతుందో గమనించాలి పదేళ్లు కష్టపడిన కార్యకర్తలు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కష్టాలు పడుతున్నాం.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి. జగిత్యాల నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఏంపీపీ, జెడ్పిటిసి టిక్కెట్లు గెలిపించుకుంటాం. గ్రామాల్లో అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు.అని హెచ్చరించారు.డీ సి సి అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పని చేస్తున్న.పార్టీ పదవులు ముఖ్యం కాదు. విశ్వసనీయతే నాకు ముఖ్యం నాలుగు దశాబ్దాలుగా నిబద్ధతగల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను. ప్రలోభాలకు లొంగే నాయకుడిని కాదు.అంటూ ఉద్వేగంగా మాట్లాడారు.

## గుడుంబా తరలిస్తున్న వారిని పట్టుకున్న గ్రామస్తులు



**ఏటూర్ నాగారం డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :**
మండలంలోని కొండాయి గ్రామపంచాయతీలో నార్లాపూర్ నుండి గుడుంబా రవాణా చేస్తున్న కొండాయి యూత్ ఆధ్వర్యంలో గుడుంబా రవాణా చేస్తున్న వారిని మంగళ వారం రాత్రి పట్టుకుని గుడుంబా పారబోయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండాయి యూత్ ఆలం ప్రసాద్ నితీష్ చిలువేరు అన్నమయ్య బత్తుల గంగరాజు ఎండి చోటు కోవెల సాంబ బచ్చల మహేష్ దబగట్ల గౌర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జఫర్ గడ్ 3వ వార్డు మెంబర్ గా మహ్మద్ యాకుబ్.

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ 17.12.2025**ః జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయతీ మూడవ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యుడు మహ్మద్ యాకుబ్ 97 రాగా తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంగ వెంకటనారాయణ కు 91ఓట్లు రాగా బిజెపిపార్టీ అభ్యర్థి ఎదులపురం జయ శంకర్ కు 67ఓట్లు వచ్చాయి 1 ఓటు నోటా కు రాగా చెల్లని ఓట్లు 4 మొత్తం వార్డు లో 341 ఓట్లు ఉండగా పోలైన ఓట్లు 260.తన సమీప అభ్యర్థి వెంకటనారాయణ పై 6 ఓట్ల తేడా తో విజయం సాధించాడు. ఈ సందర్భంగా యాకుబ్ పాషా మాట్లాడుతూ నన్ను 3వ వార్డు మెంబర్ గా ఎన్నుకొని నన్ను గెలిపించిన, అదే విధంగా నా గెలుపు కు కృషి చేసిన నా వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాబోయే ఐదు సంవత్సరాలు నా వార్డును అభివృద్ధి చేస్తానని తెలిపారు.



## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన విదేశీయులు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని మంగళవారం నార్వే, అమెరికా దేశాలకు చెందిన క్రిటీస్ ఆర్ మదర్వేల్, రాధవన్,భుపేందర్ క్రితీలు సందర్శించారు.ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ,ఉమా శంకర్ లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చరిత్ర, శిల్పకళా విశిష్టత గురించి స్టేట్ గైడ్ కరుణానిధి,టూరిజం గైడ్ విజయ్ కుమార్ లు వివరించారు.అనంతరం వారు రామప్ప సరస్సును సందర్శించారు,వారి వెంట టూరిస్ట్ పోలీసులు,పురా వస్తు,దేవాదాయ,టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

